# తొలిపలుకు

పరిశుద్ధ గ్రంథమునందలి క్రొత్త నిబంధనలోని ఎఫెసీ పత్రిక 5:19లో మన హృదయములో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు ప్రభువునందు ఆనందించాలని స్పష్టముగా చెప్పబడినది. క్రొత్త నిబంధనలో ఎక్కడా మనం సంగీత వాద్యముల సహాయముతో పాడవలెనని కోరబడలేదు. వాద్యమును వాయించుట అనునది పాడుట కాదు. దేవుడు మనలను సంపూర్ణముగా ఎరుగును. కనుకనే మనం చేసే పనులన్నిటిలో ముఖ్యముగా ఆయన యొక్క ఆరాధనా సేవలో మనమెంత సులువుగా తప్పిపోగలమో ఆయనకు ముందుగానే తెలియును. కావున ఆయనను ఆరాధించుటలోను, స్తుతించుట లోను ఆటంకములను, ఇబ్బందులన్నియు ఆయన తొలగించినాడు.

యేసుక్రీస్తు మానవునితో తన నూతన నిబంధనను స్థిరపరచినపుడు (హెబ్రీ 8:6-13, 9:15, 10:15-16) ఆయనను ఆరాధించుటకు యెరూషలేము గాని మరే యితర మందిరమునకు గాని వెళ్ళనక్కరలేని విధంగా దానిని రూపొందించాడు. ఎందుకనగా ఆ మందిరమును మన అందరిలోను ఉన్న హృదయములోనే నిర్మించాడు. గతకాలంలో మనం భౌతికమైన పద్ధతులలో దేవుని ఆరాధించవలసి యుండెడిది. అయితే ఆ పద్ధతులు ఆయన ప్రేమను, ఘనతను నిర్లక్ష్యం చేసే పారంపర్యాచారాలుగా మాత్రమే తయారైనవి. వాస్తవానికి దేవుని ఆరాధించుటలో ఈ పారంపర్యాచారాలు నిరర్థకమైనవి కూడా. ఏలయనగా చివరికి పక్షులు, జంతువులచే కూడా కొద్దిపాటి తర్ఫీదునిచ్చి ఎలాంటి భావోద్వేగాలు, ఉద్దేశ్యములు లేని కొన్ని పనులను చేయించవచ్చు. మానవుడు దేవుని ఆరాధనా క్రమమును భౌతిక పద్ధతులకు, పారంపర్యాచారాలకు మార్చుట ద్వారా ఆరాధనను ఎగతాళిచేయుటను దేవుడు చూచినాడు. కనుకనే ఆరాధనలోగల భౌతిక అంశాలన్నిటిని, బలులను మరియు మానవ కల్పిత వాద్యాలను తొలగించాలని సరళమైన పద్ధతినేర్పరిచాడు. దీనిలో యెరూషలేమునకు ప్రయాణించలేక పోవుట. బలులనర్పించే సదుపాయం లేకపోవుట. నిర్ణీత ఆరాధనా స్థలానికి వెళ్ళుటకు ద్రవ్యం కొరత మరియు నిర్దిష్ట దిశవైపు తిరిగి ఆరాధించుట వంటి ఇబ్బందిలేవీ లేవు.

మనం ఆరాధనకు సంసిద్ధులమైనపుడు మన పాటకు తోడుగా వేరే వాద్యకారుణ్ణి వెతికే అవసరం ఏర్పడదు. (అతడు వాద్యమును వాయించే క్రమంలో ఆ చింతనలో ఆరాధన నుండలి పాడుట నుండలి ప్రక్కకు తొలగిపోవచ్చును) మనం మాట్లాడుటకు, శ్రావ్యముగా పాడుటకు, దేవుని స్తుతించుటకు ఆయన మనలో ఉంచిన ఏకైక వాద్యము అనగా మన స్వరము(గాత్రము)ను వినియోగిస్తే చాలును. ఈ స్తుతి వాద్యాన్ని దేవుడే సృజించాడు. మానవుడు సృజించిన వాద్యం యొక్క ధ్వని అతనినేలాగు సంతోషపరచునో, అలాగే దేవుడు సృజించిన వాద్యం (అనగా మన స్వరం) యొక్క శ్రావ్యమైన ధ్వని కూడా ఆయనను సంతోషపరచును.

సంక్షిప్తముగా దేవుడు తనను మనం ఉన్న ఏ ప్రదేశంలోనైనా ఆరాధించే నిమిత్తం యెరూషలేములో ఉన్న తన మందిరమును మనలోనికి తెచ్చినాడని పరిశుద్ధ లేఖనాల నుండలి గ్రహించగలము. ఆయనను మనం ఎప్పుడైనా ఎక్కడైనా సంతోషపరచుటకు, మహిమ పరచుటకు, పాడలి స్తుతించుటకు మనతోటి సహోదరులను హెచ్చరించుటకు ఆయన ఆరాధనలో గల భౌతికమైన అడ్డంకులన్నిటిని మరియు వాద్యములను తొలగించాడు.

అనేక దశాబ్దాలుగా విశ్వాసులైన దేవుని పిల్లలు చాలా స్తుతిగీతాలను, హెచ్చరిక గీతాలను మరియు ఆదరణ కలిగించు పాటలను వ్రాసినారు. కనుక మనకు ఈ పాటలద్వారా దేవుని మహిమ పరచుట, తోటి సహోదరులను ప్రోత్సహించుట వంటి మహదవకాశం లభించినది.

కాబట్టి ఈ కీర్తనల పుస్తకము ఉచితముగాను మరియు తరచుగాను వాడబడును గాక! ఈ పాటలు 'ఎవరి నిమిత్తం పాడబడుచున్నవి ? ఎవరికి పాడబడుచున్నవి' అనే సంగతిని మనం మరువరాదు. తత్ఫలితంగా ఆరాధననుండలి ప్రక్కకు తొలగిపోకుండా ఉండగలము. పాడే ముందు దేవునికి ప్రార్థించవలెను. ఈ పాటల విషయంలో ఆయన నడిపింపు, దీవెనలను అడుగవలెను. తండ్రిని, ఆయన కుమారుణ్ణి, పరిశుద్ధాత్మను స్తుతించే మన అందరిని దేవుడు క్రీస్తు నందు దీవించునుగాక.

ఇట్లు ప్రభువు సేవలో

ఈ పాటల పుస్తకము ముద్రణ, పంపిణి మరియు లేఖనానుసారమైన దిద్దుబాటు చేయుటలో సహకరించిన సహోదరులు